
హైదర్‌నగర్ జయదుర్గ మైసమ్మ దేవస్థానంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


ఫతేనగర్ పైపులైన్ రోడ్డు జవహర్‌కాలనీ దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు


హస్మత్‌పేటలో అమ్మవారికి పూజలు చేసిన పీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ

మహాలక్ష్మిగా కనకదుర్గమ్మ

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బాలాజీనగర్ డివిజన్ సైబర్‌సిటీ మెరీనాస్కై గేటెడ్ కమ్యూనిటీలోని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ విజయ దుర్గా రామలింగేశ్వర ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.


సైబర్‌సిటీ మెరీనా స్కై గేటెట్ కమ్యూనిటీలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు


రాజీవ్‌గాంధీనగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్‌లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు చేసిన హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ బి.ప్రకాశ్, ఆఫీసర్ డి.లోకేశ్, స్టోర్ అసిస్టెంట్ సాంబశివరావు


కూకట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జేఎన్‌టీయూలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు


మహిళా పోలీసులతో సీఐ నర్సింహరాజు, అడ్మిన్ ఎస్ఐ సరితారెడ్డి

ఘనంగా పూల పండుగ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ పరీక్షల విభాగంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను అధికారులు, ఉద్యోగులు ఘనంగా జరుపుకున్నారు. సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కృష్ణమోహన్‌రావు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో పరీక్షల వ్యవస్థ పటిష్టత కోసం ఉద్యోగులు, అధికారులు సమైక్యంగా పనిచేయాలని సూచించారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. 7వ రోజు కూకట్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం, బీజేపీ కార్యాలయం రోడ్డులో మహిళలు బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

బాలానగర్ స్టేషన్‌కు మొదటి బహుమతి

బాలానగర్: ఐడీపీఎల్ ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న ఎంబీఆర్ గార్డెన్‌లో గురువారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు ప్రథమ బహుమతి దక్కింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్లకు చెందిన మహిళా పోలీసులు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడారు. వేడుక అనంతరం బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేయగా ప్రథమ బహుమతికి బాలానగర్, ద్వితీయ బహుమతి జీడిమెట్ల, తృతీయ బహుమతి సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్లు ఎంపికయ్యాయి. మొదటి బహుమతి రావడంపై బాలానగర్ సీఐ నర్సింహరాజు హర్షం వ్యక్తం చేశారు.

'మాగంటి సునీతను గెలిపించాలి'

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా శుక్రవారం ఎర్రగడ్డలో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశంలో ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పాల్గొన్నారు. మాగంటి సునీతను గెలిపించాలని పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉప ఎన్నికల్లో భాగంగా కార్పొరేటర్ నర్సింహయాదవ్‌కు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 19, వంకాయ 23, బెండకాయ 35, పచ్చి మిర్చి 27, బజ్జీ మిర్చి 23, కాకరకాయ 30, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 45, క్యారెట్ 38, గోబి పువ్వు 25, దొండకాయ 35, చిక్కుడు కాయ 40, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 28, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 9-10, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 115, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

గ్రూప్-1లో బొప్పన అనూషకు 112వ ర్యాంక్


అనూష

హైదర్‌నగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి గోకుల్‌ప్లాట్స్‌కు చెందిన బొప్పన అనూష గురువారం విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు సాధించింది. ఖమ్మం జిల్లాకు చెందిన బొప్పన చంద్రశేఖర్‌రావు, పద్మావతి దంపతుల కుమార్తె అనూష కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్‌తో పాటు ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా అందుకున్న అనూష రెండు గోల్డ్ మెడల్స్ సైతం అందుకుంది. ర్యాంక్ ఆధారంగా అనూషకు జిల్లా పంచాయతీ ఆఫీసర్‌గా అవకాశం వచ్చినట్లు అనూష తన ఆనందాన్ని ఆంధ్రజ్యోతితో పంచుకుంది. గ్రూప్-1లో ర్యాంకు సాధించేందుకు తన తల్లిదండ్రులతో పాటు భర్త సంతోష్ ఎంతో ప్రోత్సాహం అందించారని ఆమె పేర్కొన్నారు.


కైత్లాపూర్ రోడ్డులో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్‌కుమార్


రజక సంఘం సభ్యులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్ తదితరులు


కేపీహెచ్‌బీలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐలమ్మ రజక సంఘం సభ్యులు

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కేపీహెచ్‌బీలో ఐలమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏసుబాబు, సత్యనారాయణ, అర్జునరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

కైత్లాపూర్ మెయిన్‌రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రవణ్ కుమార్ నివాళులర్పించారు.

గౌతమీనగర్‌లో..

ఫతేనగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణ ప్రజలు మర్చిపోరని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గౌతమీనగర్‌లో రజక సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆమె విగ్రహానికి నివాళులర్పించారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలంగాణ ఆడపడుచులు ఆదర్శంగా తీసుకోవాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. కూకట్‌పల్లి కమాన్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. మూసాపేటలోని ధోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహనికి మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబురావు నివాళులర్పించారు.


కూకట్‌పల్లి కమాన్ వద్ద నివాళులర్పించిన కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత బండి రమేశ్, వెంకటేశ్వర్‌రావు

ఫిక్కీ సదస్సుకు జేఎన్‌టీయూ వీసీ హాజరు



ఏఐసీటీఈ చైర్మన్ సీతారాంకు డాక్టరేట్ పట్టాను అందజేస్తున్న జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న భారత్ ఆర్అండ్‌డీ సమ్మిట్‌కు జేఎన్‌టీయూ వైస్ చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు వేదికగా పరిశ్రమలు, విద్యా సంస్థలు, ప్రభుత్వం, స్టార్టప్‌ల నుంచి కీలకమైన వాటాదారులతో సాంకేతిక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, బలమైన భాగస్వామ్యాలను పెంపొందించడం వంటి అంశాలపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) చైర్మన్ టీజీ సీతారాంని కలిసి జేఎన్‌టీయూకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అలాగే, గత జూన్‌లో జరిగిన జేఎన్‌టీయూ స్నాతకోత్సవానికి హాజరుకాలేకపోయిన సీతారాంకు గౌరవ డాక్టరేట్ పట్టాను వీసీ కిషన్‌కుమార్ రెడ్డి స్వయంగా అందజేశారు.

బాలుడి అదృశ్యం


రేహాన్

అల్లాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన ఎండీ రేహాన్(17) ఈ నెల 24 నుంచి కనిపించడం లేదని అతడి కుటుంబ సభ్యులు అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తప్పిపోయినప్పుడు రేహాన్ పచ్చ రంగు షర్టు ధరించినట్లు తెలిపిన ఎస్ఐ మాల్యానాయక్, బాలుడికి మతిస్థిమితం సరిగా లేదని చెప్పారు. ఆచూకీ తెలిసిన వారు 8712663699కు కాల్ చేయాలని కోరారు.



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రొఫెసర్లు, విద్యార్థులు

హెచ్‌సీయూలో బతుకమ్మ వేడుకలు

రాయదుర్గం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ స్వచ్ఛమైన ప్రకృతి ఆరాధన ఉత్సవమని తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో గురువారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు, ప్రొఫెసర్లు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ అన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో తెలంగాణ ప్రజలు తమ అస్తిత్వాన్ని మరిచిపోకుండా ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్యులు గోనానాయక్, పవన్‌కుమార్, విజయలక్ష్మి, వారిజారాణి, త్రివేణి వంగర, తిరుపతి, భుజంగరెడ్డి, లత, విజయకుమారి, మంజుశ్రీ, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న మాజీ ఎంపీ వెంకటేష్‌నేత, కళాశాల చైర్మన్ డాక్టర్ కె.నరేష్

సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

హైదర్‌నగర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలల ఫ్రెషర్స్‌డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ వెంకటేష్‌నేత, కళాశాల చైర్మన్ డాక్టర్ కె.నరేష్, డైరెక్టర్ కేవీ లావణ్య, డీన్ మౌనిక హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్‌నేత మాట్లాడుతూ.. యువత దేశ సంపదని, సమయం వృథా చేసుకోకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువులో బాగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఎస్ఎన్ మీరావలి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బస్ డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించాలి

మియాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు విధులకు హాజరయ్యే డ్రైవర్లకు తప్పనిసరిగా మద్యం పరీక్షలు నిర్వహించాలని.. రోడ్లపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ సమస్యలకు కారణం కావద్దని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి సూచించారు. దసరా సందర్భంగా నగరవాసులు పెద్ద ఎత్తున స్వగ్రామాలకు తరలి వెళుతున్న నేపథ్యంలో ఆర్టీసీ, ప్రైవేటు బస్సు యాజమాన్యాలతో డీసీపీ శుక్రవారం సమావేశమయ్యారు. రోడ్లపై వాహనాల రాకపోకలు, ప్రయాణికుల భద్రత తదితర అంశాలపై చర్చించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే బస్సులను నిలపాలని, ప్రైవేటు బస్సుల నిర్వాహకులు వేరే ప్రాంతాల్లో నిలుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లతో పాటు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఎంబీ ఎఫ్ పార్కులో ఏర్పాటు చేసిన మండపంలో లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



మాదాపూర్ సాయినగర్‌లోని ఆలయంలో లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ



దుర్గాదేవి ఆలయంలో జరిగిన సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

లక్ష్మీదేవి అలంకరణలో దుర్గమ్మ

ఖేల్‌కాలనీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారిని లక్ష్మీదేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. యోగేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. ఎంబీ కాలనీలోని పోచమ్మతల్లి దేవాలయంలో లక్ష్మీపూజలు చేశారు.



హైదర్‌నగర్ జయదుర్గ మైసమ్మ దేవస్థానంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



తారానగర్ తుల్జాభవాని ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

తారానగర్‌లో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తారానగర్‌లోని తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. మసీద్‌బండలో మిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు అనిల్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకుడు రవియాదవ్ పూజలు చేశారు.



తారానగర్‌లో రోడ్డుపై నిలిచిన నీటిని తొలగిస్తున్న సిబ్బంది

జలమయమైన రోడ్లు

గచ్చిబౌలి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరదనీటిని తొలగించారు. పాత ముంబై రహదారి తారానగర్ నుంచి హైదరాబాద్ యూనివర్సిటీ మీదుగా గచ్చిబౌలి వెళ్లే రోడ్డులో వరదనీరు నిలవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో నాలుగు గంటల పాటు శ్రమించి అధికారులు నీటిని తొలగించారు. సర్కిల్ పరిధిలోని సుదర్శన్‌నగర్, తారానగర్, గోపినగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, కొండాపూర్, శ్రీరాంనగర్ తదితర ప్రాంతాల్లో వరదనీరు భారీగా చేరింది.

మియాపూర్‌లో..

మియాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. మియపూర్ బొల్లారం రోడ్డు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రోడ్డు, వైశాలి నగర్, శారదా నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. దీప్తిశ్రీనగర్, జేపీనగర్‌లో పలు కాలనీల రోడ్లు నీటితో నిండిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించేందుకు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి రంగంలోకి దిగారు. మియాపూర్‌లో రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న హఫీజ్‌పేట్ రజక సంఘం సభ్యులు



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్

మియాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు హఫీజ్‌పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాడిన ధీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో మహేష్‌యాదవ్, అశోక్, భిక్షపతి, లక్ష్మణ్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కొండాపూర్ 8వ బెటాలియన్‌లో ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న కమాండెంట్స్, సిబ్బంది

కొండాపూర్‌లో..

గచ్చిబౌలి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ పోలీస్ బెటాలియన్‌లో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు కమాండెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగాలు సాధించిన మనూ ఆర్‌సీఏ విద్యార్థులు

గ్రూప్-1 ఫలితాల్లో మనూ ఆర్‌సీఏ విద్యార్థుల సత్తా

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రూప్-1 ఫలితాల్లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ సీఎస్‌సీ రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీ (ఆర్‌సీఏ) విద్యార్థులు సత్తా చాటారని సీఎస్‌సీ డైరెక్టర్ ప్రొఫెసర్ హెచ్ అలీంబాషా తెలిపారు. యూపీఎస్సీతో పాటు గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రతి ఏటా మనూ రెసిడెన్షియల్ కోచింగ్ అకాడమీలో 100 సీట్లు కేటాయిస్తారు. అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది శిక్షణ పొందిన వారిలో బానావ్ వనజ, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కలెక్టర్, గాజరి సంగీత డీసీపీ, గంగావత్ పవన్‌కళ్యాణ్ అసిస్టెంట్ ట్రెజరీ, ముత్యాల రాజశేఖర్ జిల్లా అదనపు ఎంప్లాయిమెంట్ అధికారి, ఆర్ మేరీగోల్డ్ కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. మనూ అధికారులు, సిబ్బంది, గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.



చెట్ల పెంపకందారుల మేళాలో పాల్గొన్న ముఖ్య అతిథులు

ఘనంగా చెట్ల పెంపకందారుల మేళా

దుండిగల్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): దూలపల్లిలోని అటవీ జీవ వైవిధ్య ప్రాంగణంలో శుక్రవారం చెట్ల పెంపకందారుల మేళాను ఘనంగా నిర్వహించారు. అటవీ ఉత్పత్తుల ప్రాముఖ్యతను చర్చించడానికి రైతులు, శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. మేళాలో భాగంగా అటవీ ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఐఎఫ్‌బీ ఫారెస్ట్, కాలేజీ ములుగు, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ ఇనిస్టిట్యూట్, ట్రైబల్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చీఫ్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్, ఐఎఫ్ఎస్ డైరెక్టర్ ఐఈఎఫ్ఆర్ఈ ఐఎఫ్‌బీ వెంకటరెడ్డి, డీడీజీఐసీఎఫ్ఆర్ఈ డాక్టర్ సుధీర్‌కుమార్, ఎస్‌సీ జి.డాక్టర్ పట్నాయక్, ఎస్‌సీ జి సందీ ప్ త్రిపాఠి, ఐఎఫ్ఎస్ డాక్టర్ పంకజ్‌సింగ్ హాజరయ్యారు. రైతులు పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్ సర్కిల్ ఆఫీసులో వేడుకలను ప్రారంభిస్తున్న డీసీ నర్సింహ

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం ఉప కమిషనర్ నర్సింహ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యాయవాది నర్మద, ఏఎంసీ ప్రమీలలు డీసీతో కలిసి వేడుకలను ప్రారంభించారు. మహిళా అధికారులతో పాటు పొదుపు సంఘాల మహిళలు ఒకే రకమైన దుస్తులు ధరించి బతుకమ్మ ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదే విధంగా చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ నల్ల జయశంకర్‌గౌడ్, ప్రిన్సిపల్ నవీన్ రాజు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.


బతుకమ్మలతో భాగ్యరథి కళాశాల విద్యార్థినులు

భక్తిశ్రద్ధలతో దేవీనవరాత్రులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఆలయాలు, మండపాల్లో కొలువైన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు కుంకుమార్చనలు, హోమాలు , ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో 5వ రోజైన శుక్రవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమించ్చారు.


పేట్‌బషీరాబాద్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో లలితా దేవి అలంకరణలో అమ్మవారు


నిజాంపేటలోని ఎన్టీఆర్ రోడ్డుపై నిలిచిన నీరు


మల్లంపేటలోని ప్రభుత్వ పాఠశాల రోడ్డుపై వరద


చింతల్ సహారా హోటల్ వద్ద చెరువును తలపిస్తున్న రహదారి

ఎడతెరిపి లేని వర్షాలతో అవస్థలు

- కాలనీలు, చెరువులు,రోడ్లపై భారీగా వరద
- ఉప్పొంగిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు
- రాకపోకలకు ప్రజల ఇక్కట్లు

దుండిగల్/కుత్బుల్లాపూర్/పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 26(ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీలతో పాటు చెరువుల్లో భారీగా వర్షం నీరు చేరింది. రోడ్లపై వరద పారడంతో వాహనాల రాక పోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.

● మల్లంపేట గ్రామ శివారులోని చెరువులోకి పెద్ద మొత్తంలో వరద నీరు చేరింది. చెరువు నిండి ప్రధాన రోడ్డుపైకి మోకాలు లోతు నీరు రావడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది.

●మల్లంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల రోడ్డులో వర్షపు నీరు చేరి స్థానికులు ఇబ్బంది పడ్డారు.

● కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో పలు చోట్ల డ్రైనేజీ నీటిలో వాన నీరుతో కలిసి మ్యాన్‌హోళ్ల నుంచి రోడ్లపై పారింది. రోడ్డుపై గుంతలు ఎక్కడున్నయో తెలియక పాదచారులు, వాహనదారులు అవస్థలు పడ్డారు. చింతల్ డివిజన్ చంద్రానగర్‌లో వరద నీరు ప్రధాన రోడ్డుపైకి చేరడంతో హైడ్రా సిబ్బంది వచ్చి ఆ నీటిని తరలించేందుకు నానా అవస్థలు పడ్డారు

●కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని రామ్‌రెడ్డినగర్, గంపల బస్తీ, వెంకన్నహిల్స్ , ఎంఎన్‌రెడ్డి నగర్, దత్తాత్రేయ వంటి ప్రాంతాలో భారీగా నీరు చేరింది.

● నిజాంపేటలోని నల్లపోచమ్మ గుడి ప్రధాన రోడ్డుకు అనుసంధానమైన ఎన్టీఆర్ నగర్, విజయ్‌పురి కాలనీ రోడ్లు, అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ వల్ల వర్షాలకు పాపయ్యకుంట నిండిపోయింది. ఆకృతి మాన్షన్ వరకు వర్షం నీటితో వీధులన్నీ జలదిగ్బంధమయ్యాయి.


సుచిత్ర-కుత్బుల్లాపూర్ రోడ్డు నుంచి బ్యాంక్ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డులో ..


రామిరెడ్డినగర్‌లో ..


చింతల్ ప్రధాన రోడుపై నిలిచిన వరద నీరు వెళ్లేలా చేస్తున్న హైడ్రా సిబ్బంది

డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలి

- అధికారులను కోరిన బైరాన్ చెరువు గుడిసె వాసులు

నిజాంపేట, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని బైరాన్ చెరువు ప్రాంతాన్ని బాచుపల్లి తహసీల్దార్, కమిషనర్, బాచుపల్లి సీఐ, హైడ్రా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది శుక్రవారం సందర్శించారు. ఇందిరానగర్ ప్రాంతం లోని బైరాన్ చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో 20 ఏళ్లగా 40 మంది గిరిజన కూలీలు గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దాదాపు అన్ని గుడిసెల్లోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్నారు.ఈ నేపథ్యంలో స్థానికులు కొందరు అక్కడ గుడిసెలను తొలగించాలని హైడ్రాకు, అధికారులకు ఫిర్యా దులు చేస్తూ వచ్చారు. దీంతో అధికారుల బృందం శుక్రవారం గుడిసెలను సంద ర్శించింది. గుడిసె వాసులకు మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేసి ఆహార సదుపాయం కల్పించారు. కాగా, గుడిసె వాసులు తమకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లలు లేదా..60 గజాల స్థలం అయినా కేటాయించాలని అధికారులను కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ పూల్‌సింగ్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, సీఐ సతీష్‌కుమార్, రెవెన్యూ అధికారి రమేష్ పాల్గొన్నారు.

ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్టు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయి ముఠాను మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకొని పేట్‌బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. పోలీసు లు తెలిపిన వివరా లు ప్రకారం.. సుచిత్రలోని మై ఫ్రెండ్స్ సర్కిల్ పరిధిలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పేట్‌బషీరాబాద్ పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది.

బాధితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే


బాలయ్యబస్తీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

గాజులరామారం, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): పేదలు ఎన్నో ఏళ్లగా నివాసముంటున్న ఇళ్లను పండుగ పూట అధికారులు కూల్చి వేయడం దారుణమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారంలోని బాలయ్యనగర్, గాలి పోచమ్మబస్తీల్లోని సర్వే నెంబర్ 307లో హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉంటానన్నారు.

చాకలి ఐలమ్మకు నివాళి



తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం సూరారం తెలుగు తల్లినగర్‌లోని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ కార్యాలయంలో జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు, గట్టు అశోక్, శంకర్, లక్ష్మీ నారాయణ, బద్రి, కుమార బాలస్వామి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - (పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)